بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 25.04.2025 (Telugu)**

# హిజ్రీ 7, 8వ సంవత్సర యుద్ధాల నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 25.04.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సిర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ
نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ۙ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

---

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలపు వివిధ యుద్ధాల ప్రస్తావన జరుగుతుంది. వీటిలో ఒకటి సరియ్యా ఘాలిబ్ బిన్ అబ్దుల్లాహ్ ప్రస్తావన లభిస్తుంది. ఇది ఫిదక్ ప్రాంతం వైపు సంభవించినది. హజ్రత్ బషీర్ బిన్ సాద్ (రజి) హిజ్రీ 7వ సం॥ షాబాన్ నెలలో 30 మందితో కలిసి ఫిదక్‌లో బనూ ముర్రహ్ వైపు వెళ్ళిరి. బషీర్ బిన్ సాద్ (రజి) సహచరులందరిని బనూ ముర్రహ్ షహీద్ చేసిరి. ఈ వార్త మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అందినప్పుడు వారు సల్లం జుబైర్ బిన్ అవ్వామ్ (రజి)ను సిద్ధం చేసి, వారిని 200 మంది అనుచరులతో కలిసి పంపారు. ఈ యుద్ధంలో ముస్లింలకు విజయం లభించింది, శత్రువుల సామాగ్రి లభించినది.

మరో సరియ్యా షుజా బిన్ వహబ్ ప్రస్తావన లభిస్తుంది. ఇది హిజ్రీ 8వ సం॥ రబీఉల్ అవ్వల్‌లో సంభవించినది. ఈ యుద్ధ వివరాలు ఇట్లు ప్రస్తావించబడినవి. ఇస్లాం శత్రువులకు బనూ హవాజిన్ సహకరిస్తున్నారని, ముస్లిం మిత్ర పక్ష తెగల ప్రజలను దోచుకొని అరణ్యంలో దాచుకుంటున్నారని సీ ప్రాంతం నుండి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు వరుసగా వార్తలు అందుతుండెను. హిజ్రీ 8వ సం॥ రబీఉల్ అవ్వల్‌లో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ షుజా (రజి)ను 25 మంది సైనికులను ఇచ్చి బనూ హవాజిన్‌ను శిక్షించుటకు పంపిరి. బనూ హవాజిన్‌ను బనూ ఆమిర్ అని కూడా అంటారు. సైనికులతో కలిసి హజ్రత్ షుజా (రజి) రాత్రి పూట ప్రయాణిస్తు పగలు మాత్రం గుప్తంగా ఉండేవారు. చివరికి వీరు ఉదయం పూట అకస్మాత్తుగా బనూ ఆమిర్ కేంద్రానికి చేరుకొని వారిపై దాడి చేసిరి. వారిని వెంబడించకూడదని హజ్రత్ షుజా (రజి) తమ అనుచరులను ఆదేశించిరి. వారికి చాలా ఒంటెలు, మేకలు లభించినవి. వారిని కొట్టుకొని మదీనాకు తీసుకొని వచ్చిరి. శత్రువుల సామాగ్రిని పంచుకొనిరి. వీరిలోని ప్రతి వ్యక్తికి 15, 15 ఒంటెలు లభించినవి. ఈ యుద్ధంలో 15 రోజులు పట్టినవి.

దీని తర్వాత మరో సరియ్యా కాబ్ బిన్ ఉమైర్ ఘఫ్ఫారీ ప్రస్తావన గలదు. హిజ్రీ 8 సం॥ రబీ ఉల్ అవ్వల్‌లో ఇది సంభవించినది. వారు సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ కాబ్ బిన్ ఘఫ్ఫారీ (రజి) నాయకత్వంలో 15 మంది అనుచరులను జాతె ఇత్తిలా వైపు పంపిరి. ఇది వాదియుల్ ఖురా వెనుక ఉన్న ప్రాంతం. వీరు జాతె ఇత్తిలా సమీపానికి చేరుకున్నప్పుడు శత్రువుల ఒక గుఢచారి వీరిని చూసెను.

అతడు వెంటనే తమ మనుషులకు ముస్లింలు వచ్చిన విషయాన్ని తెలియజేసెను. కావున వారు సన్నాహాలు చేసుకొని ఒక పెద్ద సైన్యాన్ని సిద్ధం చేసుకొనిరి. అనుచరులు (రజి) వారిని ఇస్లాం వైపు ఆహ్వానించిరి. కానీ వారు నిరాకరించిరి. అనంతరం అనుచరుల (రజి) పై వారు బాణాలు విసరడం మొదలు పెట్టిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు వారి ఈ దాడిని చూసి వారితో వీరోచితంగా పోరాడిరి. తుదకు పోరాడుతు అందరికందరు అమరులైరి. అమరులైన ఈ అనుచరులలో ఒక అనుచరుడు గాయపడి క్రింద పడిపోయెను. అతడు అక్కడి నుండి తప్పించుకొనెను. ఒక కథనం ప్రకారం తప్పించుకున్నది కాబ్ బిన్ ఉమైర్ అని అంటారు. దాని వివరాలు ఇట్లు వ్రాయబడినవి. రాత్రి కొంచెం చల్లబడిన తర్వాత వారు సవారై మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని, ఈ ఘటన గురించి సమాచారం అందించిరి. ఈ వార్త వలన వారు సల్లం తీవ్ర దుఃఖానికి గురైరి. అప్పటికప్పుడే వారి వైపు ఒక సైన్యాన్ని పంపాలని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంకల్పించిరి. కానీ అక్కడి ప్రజలు ఆ ప్రాంతం నుండి చెల్లాచెదురై అటు ఇటు వెళ్లిపోయారని తెలిసినందున సైన్యాన్ని పంపే సంకల్పాన్ని వాయిదా వేసుకొనిరి.

హిజ్రీ 8వ సం॥ జమాదిఉల్ ఊలా అనగా క్రీ॥ శ॥ 626వ సం॥ సెప్టెంబర్ నెలలో మౌతా యుద్ధం సంభవించెను. మౌతా అనేది సిరియా ప్రాంతంలో మదీనా నుండి సుమారు 600 మైళ్ల దూరాన ఉన్నది. ముస్లిం దూత హారిస్ బిన్ ఉమైర్ (రజి) బాధాకరమైన అమరత్వమే ఈ యుద్ధానికి కారణమయ్యెను. ఈ అమరత్వం వలన వారు సల్లం తీవ్ర విషాదానికి గురైనారు. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రోమ్ ప్రభుత్వం తరపున బస్ర పాలకునిగా ఉన్న ఘస్సాన్ తెగ నాయకునికి లేదా స్వయంగా రోమ్ ఖైసర్ (చక్రవర్తి)కి ఒక లేఖ వ్రాశారు. వారు ముస్లింలకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని, వారు 15 మంది ముస్లింలను అతి కిరాతకంగా హత్య చేశారని ఈ లేఖలో రోమ్ తెగల గురించి బహుశా ఫిర్యాదు చేయబడెను. హజ్రత్ హారిస్ (రజి) ద్వారా ఈ లేఖ పంపబడెను. వారు మౌతా ప్రాంతంలో విడిది చేసిరి. అక్కడ ఘస్సాన్ తెగ ఒక నాయకుడు షర్‌హబీల్ వారికి కలిసెను. అతడు హజ్రత్ హారిస్ (రజి)ను బంధించి హత్య చేసెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ హారిస్ (రజి) అమరులైన ఈ వార్త అందినప్పుడు ఈ ఘటనతో పాటు గత సంఘటన బదులుగా శిక్షించడానికి మూడు వేల మందితో సైన్యాన్ని సిద్ధం చేయించి, దానికి జైద్ బిన్ హారిసను అధ్యక్షునిగా నియమించిరి. వారు సల్లం ఇట్లనిరి. ఒక వేళ జైద్ అమరుడైనచో హజ్రత్ జాఫర్ బిన్ అబీ తాలిబ్ అధ్యక్షునిగా ఉంటాడు. ఒక వేళ హజ్రత్ జాఫర్ బిన్ అబీ తాలిబ్ అమరుడైనచో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా అధ్యక్షునిగా ఉంటాడు. అనంతరం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా అమరులైనచో ముస్లింలు కోరిన వ్యక్తిని తమ అధ్యక్షునిగా నియమించుకోవచ్చును.

అప్పుడు నూమాన్ నామం గల ఒక యూదుడు అక్కడే ఉండెను. అతడిట్లనెను. ఓ అబుల్ ఖాసిమ్! మీరు ప్రవక్త అయినచో మీరు ఎవరెవరి పేర్లు చెప్పారో వారందరు అమరులైతారు. అనంతరం అదే యూదుడు హజ్రత్ జైద్ (రజి)తో ఇట్లనెను. ఓ జైద్ (రజి)! మరణాదేశం చెయ్యుము. ఒక వేళ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) నిజమైన ప్రవక్త అయినచో మీరు తిరిగి రాలేరు. హజ్రత్ జైద్ (రజి) ఇట్లనిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని నిజమైన ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను. వారు సల్లం అధ్యక్షులను నియమిస్తున్నప్పుడు హజ్రత్ జాఫర్ (రజి) ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! నా మీద జైద్‌ను అధ్యక్షునిగా నియమిస్తారని నేను ఊహించలేదు. వారు సల్లం ఇట్లనిరి. ఏది మంచిదో నీకు తెలియదు వెళ్లు!

హజ్రత్ జైద్ (రజి)కు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక తెల్లటి పతాకం అందించి, ఇట్లు ఆదేశించిరి. హజ్రత్ హారిస్ (రజి) అమరులైన ప్రాంతానికి చేరుకొని ప్రజలను ఇస్లాం వైపు ఆహ్వానించుము. వారు స్వీకరించినచో సరే లేనిచో వారికి వ్యతిరేకంగా అల్లాహ్ తఆలాతో సహాయం యాచించి యుద్ధం చేయండి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయా ప్రజలకు వీడ్కోలు పలుకుతు ఇట్లు ఉపదేశించిరి. అల్లాహ్ తఆలా భీతిని అవలంభించండి, తమ తోటి ముస్లింల మేలు కొరకు ఆదేశమిస్తున్నాను. అల్లాహ్ నామంతో అల్లాహ్ వ్యతిరేకులతో పోరాడండి. మోసం చేయకూడదు, అవినీతికి పాల్పడకూడదు, పాలు త్రాగే పిల్లలను హత్య చేయకూడదు, ఒక స్త్రీని లేదా వృద్ధుడిని హత్య చేయకూడదు. ఖర్జూరపు చెట్టును నరకండి, ఒత్తి చెట్టును కూడా నరకకండి, భవనాన్ని ధ్వసం చేయకండి. అనంతరం సైన్యాధ్యక్షునితో ఇట్లనిరి. ఒక అన్యారాధకుడు మీకు తారసపడినచో అతణ్ణి మూడు విషయాల వైపు ఆహ్వానించుము. వీటిలోని ఏ ఒక్క విషయాన్ని ఆమోదించినా స్వీకరించండి, వారికి బాధ కలిగించ కూడదు. వారికిట్లు ఆహ్వానం పలుకుము. వారు తమ నగరం నుండి వలసదారుల పగరానికి వెళ్ళిపో వలెను, ఒక వేళ వారిలా చేసినచో వారికిట్లు తెలుపుము. వలసదారులకు లభించినదే వారికి కూడా లభించును. వారు నిరాకరించినచో వారికిట్లు చెప్పుము. వారు ముస్లింలలోని గ్రామీణ ప్రజల వద్దకు వెళ్లవచ్చును. మిగతా ముస్లింలకు ఉన్న ఆదేశాలే వారికి వర్తించును. కానీ వారు ముస్లింలతో కలిసి యుద్ధం చేయనంత వరకు వారికి శత్రువుల సామాగ్రి, ఫై ధనం నుండి భాగం లభించదు. వారు దీనిని కూడా నిరాకరించినచో వారితో పన్నును అడగండి. వారు ఒప్పుకున్నచో స్వీకరించండి, వారికి కష్టం కలిగించకండి. వారు దీనిని కూడా నిరాకరించినచో వారికి వ్యతిరేకంగా అల్లాహ్ తఆలాతో సహాయం యాచించి, వారితో యుద్ధం చేయండి. మీరు ఏదేని కోట లేదా నగరాన్ని చుట్టుముట్టినప్పుడు వారు అల్లాహ్, అతని ప్రవక్త బాధ్యతను నియమించుటకు సంకల్పించినప్పుడు అల్లాహ్, అతని ప్రవక్త బాధ్యతను ఒప్పుకోకండి.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. అల్లాహ్ తఆలా వివేకం వలన ఈ సంఘటన పూర్తిగా ఇలాగే జరిగెను. మొదట హజ్రత్ జైద్ (రజి) అమరులైరి, అనంతరం హజ్రత్ జాఫర్ (రజి) సైన్యానికి నాయకత్వం వహించారు. తర్వాత వారు కూడా అమరులైరి. ఆ తర్వాత అబ్దుల్లాహ్ బిన్ రవాహా (రజి) సైన్యానికి నాయకత్వం వహించారు. కానీ అనంతరం వారు కూడా అమరులైరి. సైన్యం చెల్లాచెదురయ్యే పరిస్థితి ఏర్పడిన తరుణంలో కొందరు ముస్లింలు చెప్పడంతో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) ఇస్లాం పతాకాన్ని అందుకొనిరి. వారి చేతిలో అల్లాహ్ తఆలా ముస్లింలకు విజయం ప్రసాదించెను. వారు ఇస్లాం సైన్యాన్ని సురక్షితంగా తిరిగి తీసుకొచ్చారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇంకా ఈ ప్రస్తావన కొనగుతుంది. తర్వాత కూడా ప్రస్తావించబడును. ఇన్షాఅల్లాహ్. ఇప్పుడు నేను ఒక అమరుని గురించి మరియు కొందరు మృతుల గురించి ప్రస్తావింతును. నమాజ్ తర్వాత వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును.

(1) గౌ॥ లయీక్ అహ్మద్ చీమా గారు తండ్రి గౌ॥ చౌద్రీ నజీర్ అహ్మద్ చీమా గారు. ఏప్రిల్ 18వ తేదీన కరాచీలో ఒక సమూహం దాడి చేసి ఇటుకలు, రాళ్ళతో కొట్టి కొట్టి అతి కిరాతగంగా షహీద్ చేశారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. అమరుని వయసు 47 సం॥లు. అమరుడు ఒక వర్క్ షాప్ నడిపేవారు. వారి నిజాయితి వలన వారి వ్యాపారం చాలా విశాలమయ్యెను. మృతుడు వసియ్యత్ చేసిరి, జమాఅత్‌లో చాలా క్రియాశీలక సభ్యులుగా ఉండిరి, నమాజులు, ఉపావాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు, తహజ్జుద్ నమాజ్ సలుపేవారు, కలిసి మెలిసి ఉండేవారు,

ప్రేమించేవారు, ఎంతో ధైర్యశాలి, ఇతరులకు ధైర్యం కల్పించేవారు, ఖిలాఫత్‌తో ప్రత్యేక అనుబంధ ముండెను, జుమా ఖుత్బాలను శ్రద్ధతో వినేవారు, జమాఅత్ డ్యూటీలు, వాజ్బాల కొరకు హాజరగుటకు అనుక్షణం సిద్ధంగా ఉండేవారు. అమరత్వ ఘటన కంటే రెండు రోజుల క్రితం వ్యతిరేకుల తరపున న్యాయస్థానంలో వీరికి బెదిరింపులు కూడ ఇవ్వబడెను. అమరునికి పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల ప్రగాఢ అభిమానముండెను. వీరి జ్ఞాపకార్థం ఇద్దరు భార్యలు ఏడుగురు పిల్లలున్నారు. ఇంకా ఒక సోదరి, ఒక సోదరుడున్నాడు.

అమరుని సద్గుణాలను ప్రస్తావిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేడు ఖుసూర్‌లోని ఒక గ్రామంలో ఒక నవయువకుడైన అహ్మదీ అమరుడైన సమాచారం అందినది. వివరాలు ఇంకా తెలియరాలేదు.

అనంతరం హుజూరె అన్వర్ వ్యతిరేకుల గురించి ఇట్లు ప్రార్థన చేసిరి. అల్లాహ్ తఆలా ఈ క్రూరులను త్వరగా శిక్షించుగాక! వారి కొరకు ఇప్పుడు ఇట్లు ప్రార్థన చేయవలెను.

اَللّٰھُمَّ مَزِّقْھُمْ کُلَّ مُمَزَّقٍ وَسَحِّقْھُمْ تَسْحِیْقًا

(2) గౌ॥ అమతుల్ ముసవ్విర్ నూరీ భర్త డా॥ మస్ఊదుల్ హసన్ నూరీ గారు. మృతురాలు గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. మృతురాలు హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారు (రజి) కుమారుని కుమార్తె మరియు హజ్రత్ నవాబ్ అమతుల్ హఫీజ్ బేగం గారి కుమార్తె కూతురు. మిర్జా దాఊద్ అహ్మద్ గారి కూతురు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈమె నాకు చిన్నాన వరుస సోదరి అవుతారు. అల్లాహ్ తఆలా కృపానుసారం ఈమె వసియ్యత్ చేసి ఉండిరి. ఈమె నమాజులు, ఉపావాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు, అల్లాహ్‌పై నమ్మకస్తురాలు, సత్యస్వభావి కులు, వివిధ మతాల గురించి చదివేవారు, భర్తకు చేదోడు వాదోడుగా ఉండేవారు, సహనశీలురాలు, వినమ్రురాలు, ధార్మిక సేవకురాలు, పవిత్ర ఖుర్‌ఆన్‌ను అభిమానించేవారు, పేదల పెన్నిధి, హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పుస్తకాలను పఠించేవారు, జీవిత సమర్పితులను గౌరవించే మహిళగా ఉండిరి.

(3) గౌ॥ హసన్ సానూఘూ అబూబక్ర్ గారు లోకల్ ముబల్లిఘ్. వీరు 63 సం॥ల వయసులో కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. మృతులు స్థానిక భాషలో పవిత్ర ఖుర్‌ఆన్ దర్స్ (పాఠం) ఇచ్చేవారు. అది రేడియోలో ప్రసారం అయ్యేది. మృతుడు అల్‌అజ్‌హర్ విశ్వవిద్యాలయం నుండి విద్యనభ్యసించిరి. మృతురాలు సత్కార్యులు, ప్రచారం చేయు ఆసక్తి కలిగినవారు, ధైర్యశాలి, ఉత్తమ ప్రసంగీకులు, పవిత్ర ఖుర్‌ఆన్ వీరాభిమాని, ఎల్లప్పుడు చిరునవ్వుతో కనిపించేవారు. హుజూరె అన్వర్ ఇట్లు ప్రార్థన చేసిరి. ఇలాంటి సేవకులను అల్లాహ్ తఆలా జమాఅత్‌నకు ఎల్లప్పుడు ప్రసాదిస్తు ఉండుగాక!

ఖుత్బా ముగింపులో హుజూరె అన్వర్ మృతులందరి క్షమాపణ, స్థాయి అంతస్తుల పెరుగుదలకు ప్రార్థన చేసిరి.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔